www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 20 నవంబర్ 2022

5

కాకినాడ

'మతి చలించిన మాజీ సిఎం చంద్రబాబు'

ప్రజాశక్తి - పెద్దాపురం

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జనరంజక పరిపాలన సాగిస్తుంటే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మతి చలించినట్లు మాట్లాడుతున్నారని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు విమర్శించారు. పెద్దాపురంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిపాలన వికేంద్రీకరణతో సమగ్ర అభివృద్ధి చేయాలని జగన్ కృషి చేస్తుంటే చంద్రబాబు వ్యతిరేకిస్తున్నారన్నారు. రాయల సీమకు హైకోర్టు రాకుండా అడ్డుపడుతున్నారని ప్రజలు చంద్రబాబుని నిలదీస్తుంటే విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారన్నారు. చంద్రబాబు అన్నట్లు 2024 ఎన్నికలు ఆయనకు చివరి ఎన్నికలు అవడంలో సందేహం లేదన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్సీపీ అన్ని సీట్లు వైసిపి గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ బొడ్డు తులసీమంగతాయారు, వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ పాల్గొన్నారు.

సమావేశంలో చర్చిస్తున్న సిపిఎం నాయకులు

ప్రభుత్వమే పేదలకు ఇళ్లు నిర్మించాలి

- అర్హులకు టిడ్కో గృహాలు తక్షణమే అప్పగించాలి : సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి - కాకినాడ

ప్రభుత్వమే పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, అర్హులైన వారికి టిడ్కో గృహాలు తక్షణమే అప్పగించాలని సిపిఎం డిమాండ్ చేసింది. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్‌లో కె. సత్తిరాజు అధ్యక్షతన సిపిఎం కాకినాడ అర్బన్ శాఖ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం. రాజశేఖర్, జిల్లా నాయకులు దువ్వ శేషబాబ్జీలు మాట్లాడుతూ నగరంలో అధికార, ప్రతిపక్ష నాయకులు వ్యక్తిగత విమర్శలు మానుకుని నగర సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు. పేదలందరికీ ఇళ్ల నిర్మాణం గురించి అధికారులు లబ్ధిదారులను ఒత్తిడి చేయడం సమంజసం కాదని ప్రభుత్వమే పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. టిడ్కో గృహాలు మంజూరు లో తొలి జాబితా లబ్ధిదారులకు డబ్బు తిరిగి చెల్లించడం, కొత్తవారికి అవకాశం కల్పించడం అనుమానాలకు తావిస్తోందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు టిడ్కో గృహాలు తక్షణమే అప్పగించాలన్నారు. మడ అడవుల రక్షణలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, ఈ చర్య ద్వారా ఆయినా భవిష్యత్‌లో పర్యావరణ హాని కలిగించే పద్ధతులకు స్వస్తి పలకాలన్నారు. సమావేశంలో మేడిశెట్టి వెంకట రమణ, కె. నాగజ్యోతి, వేణు, మలక వెంకట రమణ, టి. రాజా, కె. సూర్య, పలివెల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆశలపై వేధింపులు

రాజకీయ నాయకులకు తోడు అధికారులు.. కార్యకర్తలపై డిపిఎంయు డాక్టర్ శ్రీనివాస్ బెదిరింపులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

గ్రామాల్లో ప్రజలకు నిత్యం ఆరోగ్య వైద్య సేవలు అందే విధంగా కృషి చేస్తున్న ఆశ కార్యకర్తలపై ఇటు అధికార పార్టీ నాయకులు,అటు అధికారుల వేధింపులు అధికమయ్యాయి. ఇచ్చేది అరకొర వేతనాలే అయినా ఒత్తిళ్లు పెరిగి పోయాయి. అయినా తప్పనిసరి పరిస్థితుల్లో దిక్కులేని స్థితిలో వారు పని చేయాల్సి వస్తుంది.

కాకినాడ, తూర్పుగోదావరి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో 3 వేల 200 మంది ఆశ కార్యకర్తలు పనిచేస్తున్నారు. మాతా శిశు మరణాలను తగ్గించేందుకు కృషి, ప్రభుత్వాస్పత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా ప్రోత్సాహించడం, తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం వంటి పనులతో బాటు, పుట్టిన చిన్న పిల్లలకు ఇమ్యునైజేషన్ వ్యాక్సిన్లు వేయించడం, 12 వారాల లోపు ఉన్న గర్భిణులను గుర్తించి, వారిని వివరాలు నమోదు చేయడం వంటి విధులు వీరే చేయాలి. అంతే కాకుండా డెంగి, టిబి, లెప్రసి, సర్వేలు కూడా చేయాలి. ఇలా అనేక పనులతో నిత్యం తీవ్ర ఒత్తిళ్ల మధ్య ఆశలు విధులు నిర్వహిస్తున్నారు.

బ్యాంకు స్టేట్ మెంట్లు తీసుకురావాలని బెదిరింపులు

కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డిస్ట్రిక్ ప్రోగ్రాం మేనేజ్ మెంట్ యూనిట్ (డిపిఎంయు) లో పని చేస్తున్న డాక్టర్ శ్రీనివాస్ తమను కొంతకాలంగా బెదిరిస్తున్నట్లు ఆశ వర్కర్లు ఆరోపిస్తున్నారు. 2018-19 నుంచి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ సాంకేతిక కారణాల వలన 6 నుంచి 9 నెలల పాటు సుమారు 50 మంది ఆశల వేతనాలు జమ కాలేదు. దీంతో వారు నెల తరబడి కార్యాలయంలో చుట్టూ తిరుగుతున్నా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. దీనిపై సంబంధిత ప్రోగ్రాం అధికారి అయిన శ్రీనివాస్ కలిసి సమస్య వివరించారు. ఇదే అదునుగా భావించిన ఆయన అప్పటి నుంచి పలువురు ఆశలపై వేధింపులకు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. రాజమండ్రి అర్బన్, చుట్టుపక్కల ప్రాంతాల్లో పని చేస్తున్న సుమారు 150 మంది ఆశలను నాలుగు సంవత్సరాల కాలం నుంచి బ్యాంక్ స్టేట్‌మెంట్లు తీసుకురావాలని ఒత్తిళ్లు తీసుకొస్తున్నారు. కొంతమందిని తొలగిస్తామని తరచూ బెదిరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 25 మంది ఆశా వర్కర్లు కోవిడ్ కాలంలో ప్రజలకు సేవలు అందిస్తూ కోవిడ్ సోకి మొత్తంమీద, అనారోగ్య కారణాల వల్ల మరికొంతంద మరణించారు. వారి స్థానాల్లో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని పలుమార్లు ఆందోళన చేపట్టి వినతి పత్రాలు ఇచ్చినా పట్టని డిపిఎంయు డాక్టర్ శ్రీనివాస్ సొంత ప్రయోజనాల కోసం ఆశా వర్కర్లను వేధిస్తున్నారనే విమర్శలు ఎదు ర్కొంటున్నారు. సాంకేతిక లోపం వల్ల నెలల తరబడి జీతాలు ఆగిపోయినా ఇప్పటి వరకు ఏ మాత్రం పట్టించుకోని ఆయన ఉన్నట్టుండి నాలుగేళ్ల కాలం నుంచి 150 మంది వర్కర్ల బ్యాంక్ స్టేట్ మెంట్లు తీసుకురావాలని పట్టు బట్టడం సరి కాదని, అధికారులు మధ్య ఉన్న విభేదాల వలనే వీరిపై వేధింపులు ఎక్కువయ్యాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

దీనిపై డాక్టర్ శ్రీనివాస్ ను ప్రజాశక్తి వివరణ కోరగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే అందరి బ్యాంకు స్టేట్ మెంట్లు అడిగామని తెలిపారు. ఆశాల్ని తాను బెదిరింపులకు దిగినట్లు వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు.

బ్లాక్ మెయిలింగ్ సరికాదు

ఎన్నో ప్రయాసలు పడుతూ, ప్రాణాలు పణంగా పెట్టి సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లను శ్రీనివాస్ బెదిరింపులకు పాల్పడడం సరికాదు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆశా వర్కర్స్ పోరాటాన్ని ఉద్ధృతం చేస్తాం.

చంద్రమళ్ల పద్మ, ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు

వేధింపులు సరి కావు

సాంకేతిక కారణాలవల్ల సుమారు 50 మంది ఆశ వర్కర్ల వేతనాలు నిలిచిపోగా రాజమండ్రి అర్బన్ పరిధిలోని 150 మంది బ్యాంకు స్టేట్ మెంట్లను ఇవ్వాలని కోరడం కక్షిగింపు వేధించే పులకు దిగడమే. శ్రీనివాస్ వ్యవహార శైలి మార్చుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తాం.

జి. బేబీరాణి, సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు

డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వారికి ఫిర్యాదు చేస్తున్న సిఐటియు నాయకులు

'పట్టాభి'లో భద్రతా చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి - కాకినాడ

పెద్దాపురం ఇండస్ట్రియల్ ఏరియాలోగల పట్టాభి ఆగ్రో ఫుడ్స్ లిమిటెడ్ పరిశ్రమంలో గత కొంతకాలంగా అనేక ప్రమాదాలకు నిలయంగా మారిందని దాదాపు 1500 మంది పని చేస్తున్న రక్షణకు సంబంధించి సేఫ్టీ సౌకర్యాలు ఏమీ పాటించడం లేదని సిఐటియు ఆధ్వర్యంలో పట్టాభి పరిశ్రమ కార్మికులు కాకినాడ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదుచేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజకుమార్ మాట్లాడుతూ పట్టాభి పరిశ్రమలో బ్రాయిలర్ వద్ద రక్షణ సదుపాయాలులేక నాయుడు అనే కార్మికుడు వేడినీళ్లలో పడి మరణించడం జరిగిందని, మరణించిన కార్మికుని కుటుంబానికి వర్క్ మెన్ కంపెన్సేషన్ చట్టప్రకారం వయసు, నైపుణ్యం ఆధారంగా 15 లక్షలు నష్టపరిహారం చెల్లించాల్సి ఉండగా, యాజమాన్యం 15వేలు చెల్లించి చేతులు దులుపేసుకుందని మర్శించారు. వేయింగ్ బ్రిడ్జ్ వద్ద కనీసంగా ఏర్పాట్లు లేకపోవడంతో అనేకమంది డ్రైవర్లు, క్లినర్లకు అవయవాలు కోల్పోయారని, ఈ ఘటనలు ఏవికూడా ప్రభుత్వ అధికారులు దష్టికిగాని, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్‌కు తెలియకుండా యాజమాన్యం మేనేజ్ చేసి కార్మికులకు అన్యాయం చేసిందన్నారు. కాబట్టే సీఐటీయూ ఆధ్వర్యంలో అధికారులకు ఘటనల వివరాలతో సహ ఫిర్యాదు చేశామని, అధికారులు తక్షణమే పట్టాభి ఆగ్రో ఫుడ్స్ కంపెనీ యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పట్టాభి ఆగ్రో ఫుడ్స్ పరిశ్రమలో కార్మిక చట్టాలు అమలు చేయాలి

పెద్దాపురం పట్టాభి ఆగ్రో ఫుడ్స్ పరిశ్రమలో కార్మిక చట్టాలు అమలు చేసేందుకు కార్మిక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సిఐటియు మండల అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు డిమాండ్ చేశారు. పట్టాభి అగ్రో పరిశ్రమంలో తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని చేపట్టిన ఆందోళనలో భాగంగా శనివారం పరిశ్రమ గేటు వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. సత్తిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా యాజమాన్యం పరిశ్రమకు సంబంధించిన అన్ని రాయితీలు పొందుతూ కార్మికులకు మాత్రం కార్మిక చట్టాలు అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. గత రెండు నెలలుగా కార్మికులు ఆందోళన చేస్తున్నారని

పరిశ్రమ గేటు వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో పెద్దాపురం సిఐటియు నాయకులు దారపురెడ్డి క్రాంతి, దేవాబత్తుల రమేష్ బాబు,నీలపాల సూరిబాబు, డి.కృష్ణ, ఆర్ వీర్రాజు, బేదంపూడి పెదబాబు, కొమ్ము వరప్రసాద్, మిరియాల వెంకటేశ్వరరావు, నరాల శ్రీనివాసు, గోళ్ల బాలరాజు, బ్రహ్మానందం, అప్పారావు, బారంగి తేజ, మూడే విష్ణు, పెంకే శ్రీను, కందా శివ, జాన్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

రత్నగిరికి లక్ష మంది యాత్రికులు

కొండపై కిక్కిరిసిన యాత్రికులు

ప్రజాశక్తి - అన్నవరం

కార్తీక మాసం ముగింపు సమయం కావడంతో శనివారం పర్వదినం సందర్భంగా సుమారు లక్ష మంది యాత్రికులు కొండపైకి రావడంతో రత్నగిరి భక్తజన సంద్రంగా మారింది. యాత్రికులు రద్దీని దృష్టిలో పెట్టుకుని దేవస్థాన అధికారులు అర్ధరాత్రి ఒంటి గంట నుండి వ్రతాలు, సర్వ దర్శనానికి ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం 4 గంటల వరకు సుమారు 12 వేలు వ్రతాలు, జరిగినట్లు అధికారులు తెలిపారు. ఇంత రద్దీ ఉన్నా, వ్రత మండపాల వద్ద కానీ, దర్శనం క్యూలైన్ల వద్ద కానీ సెక్యూరిటీ సిబ్బంది లేకపోవడంతో చాలా మండపాల వద్ద తొక్కిసలాట జరిగింది. పర్యవేక్షణ ఉద్యోగుల నిర్లక్ష్యం వైఖరి అంటూ పలువురు యాత్రికులు ఆరోపించారు. యాత్రికులు రద్దీ తో వివిధ విభాగాల ద్వారా ఈ ఒక్కరోజు స్వామి వారికి సుమారు కోటిన్నర నుండి 2 కోట్లు ఆదాయం వచ్చినట్లు దేవస్థానం పి.ఆర్.ఓ కొండలరావు వెల్లడించారు.

నాలుగు రోజులుగా చంద్రబాబు ఏకపాత్రాభినయం

- ఎంఎల్ఎ కన్నబాబు

ప్రజాశక్తి - కాకినాడరూరల్

రాష్ట్రంలో క్యాడర్‌ను కాపాడుకునే ప్రయత్నంలో గత నాలుగు రోజులుగా చంద్రబాబు నాయుడు ఏకపాత్రాభినయం చేస్తున్నారని ఎంఎల్ఎ కురసాల కన్నబాబు విమర్శించారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2024 మాకు చివరి ఎన్నికలు అంటూ తిరుగుతున్న చంద్రబాబుకు ఆ భద్రత భావం ఏర్పడిం దన్నారు. క్యాడర్‌ను కాపాడుకునే ప్రయ త్నంలో ముఖ్యమంత్రిని తాటతీస్తానంటూ కార్యకర్తలను రెచ్చగొడుతు తప్పుడు వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. 14 ఏళ్లు ముఖ్య మంత్రిగా చేసిన వ్యక్తి మాట్లాడ వలసిన భాష ఇదేనా అని ప్రశ్నించారు. నోవాటెల్ హోటల్లో పవన్‌కళ్యాణ్‌ను కలిసిన తర్వాత ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చంద్రబాబు అయోమయంలో పడ్డారన్నారు. చంద్రబాబు నాయుడు కావాలనే దాడులు చేయించుకుని సానుభూతి పొందాలని చూస్తున్నారన్నారు. జడ్ కేటగిరి ఉన్నా వ్యక్తిపై ఎవరైనా దాడులు చెయ్యగలరా అన్నారు. ఆక్వారంగ సమస్యలను ప్రభు త్వానికి అంటగట్టాలని చూస్తున్నారన్నారు. ఫీడ్ కంపెనీలన్నీ చంద్రబాబుకి సంబంధించిన వారివే కావడంతో ఫీడ్ ధరలు పెంచి రైతులను ముంచేయాలని చూశారన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఆక్వా ధరలు పెరగకుండా అడ్డుకున్నారన్నారు. హత్య రాజకీయాలనేది చంద్రబాబు కంపెనీకు తెలుసని వైసిపికి హత్య రాజకీయాలు తెలియవన్నారు. చంద్రబాబు అన్నట్టుగా ఆయనకు 2024 ఎన్నికలే చివరి ఎన్నికలన్నారు. మూడు రాజ ధానులు అమలు, కర్నూల్లో హైకోర్టు ఏర్పాటు చేస్తామన్నారు.

కార్టూ'నిజం'

లే అవుట్ల వద్ద లబ్ధిదారులు, అధికారులతో కలెక్టర్ కృతికా శుక్లా

ప్రతి శనివారం హౌసింగ్ డే

ప్రజాశక్తి - కాకినాడ

గృహ నిర్మాణాల లక్ష్యాలను చేరుకునే దిశగా ప్రతి శనివారం జిల్లాలో ప్రత్యేకంగా హౌసింగ్ డేను నిర్వహిస్తు న్నట్టు కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. శనివారం యు.కొత్త పల్లి మండలం కొమరగిరిలో నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకానికి సంబంధించి కాకినాడ అర్బన్ లబ్ధిదారులకు కేటాయించిన కొమరగిరి లేఅవుట్‌ను, కాకినాడ గ్రామీణ నియోజకవర్గం నేమం గ్రామంలో ఉన్న 3, 4 లేఔట్లలో జరుగుతున్న గృహ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా రెవెన్యూ, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, హౌసింగ్, ఆర్డబ్ల్యూఎస్, ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్ తదితర శాఖల అధికా రులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లా డుతూ నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు పథకం ద్వారా జిల్లాలో చేపట్టిన గృహ నిర్మాణాలు గత నాలుగైదు నెలలుగా వర్షాలు కారణంగా మందకొడిగా సాగాయన్నారు. జిల్లాలో గృహ నిర్మాణ లక్ష్యాలు సాధించే దిశగా ప్రతి శనివారం హౌసింగ్ డేను నిర్వహిస్తున్నామన్నారు. దీనిద్వారా మండల ప్రత్యేక అధికారుల బృందం ఆయా మండలాలలోని లేఅవు ట్లను సందర్శించి గృహ నిర్మాణ పనులను సమీక్షిస్తారన్నారు. కొమరగిరి లేఔట్‌కు సంబంధించి 13 వేల గహాలు మంజూరు కాగా అయిదుగురు గుత్తేదారులతో పనులు చేపట్టారన్నారు. ఇక్కడ నిర్మాణ పనులకు అవసరమైన ఆర్.ఎం.సి. ప్లాంట్, బ్రిక్స్ ప్లాంట్‌తోపాటు రూ.25 లక్షలతో పైపులైన్లు మంజూరు చేశామన్నారు. రానున్న మూడు నెలల్లో కొమరగిరి లేఔట్లకు సంబంధించి సుమారుగా ఐదు వేల ఇళ్లు గృహప్రవేశాలకు సిద్ధం చేయను న్నట్టు తెలిపారు. నేమంలో లేఔట్-4 కు సంబంధించి 1,100 గృహాలు మంజూరు కాగా ఇటీవలే ప్రభుత్వం రూ.రెండు కోట్లు మంజూరు చేయడంతో రెండు బ్రిడ్జి నిర్మాణ పనులు ఇతర కల్వర్టు పనులు చేపట్టినట్టు తెలిపారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసుకుని నెల రోజులలో గ్రౌండింగ్ పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుం టున్నామన్నారు. నేమం లేఔట్-3కి సంబంధించి 1,700 గృహాలు మంజూరు కాగా ఇప్పటికే 330 పూర్తయ్యా యన్నారు. పర్యటనలో కలెక్టర్ వెంట కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు, కాకినాడ ఆర్డీఓ బీవీ రమణ, హౌసింగ్ పీడీ బి.సుధాకర్ పట్నాయక్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎం.శ్రీనివాసు, ఎలక్ట్రిసిటీ ఇఇ జి.ప్రసాద్, ఇరిగేషన్ ఇఇ దుర్గాప్రసాద్, డిఎల్‌డిఓ పి.నారాయణమూర్తి, కాకినాడ అర్బన్, గ్రామీణ తహశీల్దార్లు వైహెచ్.ఎస్.సతీష్, మురార్జీ ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు.

కాకినాడ రైల్వే స్టేషన్ నుంచి ఢిల్లీ బయలుదేరుతున్న మెడికల్ రిప్స్

21న మెడికల్ రిప్స్ చలో పార్లమెంట్

ప్రజాశక్తి - కాకినాడ

ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ రిప్రజెంటేటివ్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ ఎంఆర్ఏఐ) పిలుపు మేరకు ఈ నెల 21 న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగే చలో పార్లమెంటు ఆందోళనలో పాల్గొనడానికి కాకినాడ నుండి 20 మంది మెడికల్ రిప్స్ శనివారం ఉదయం బయలుదేరారు. మెడికల్ రిప్స్ యూనియన్ రాష్ట్ర జాయింట్ జనరల్ సెక్రటరీ సి. వెంకట్రావు, రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్‌లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయీస్ యాక్ట్‌ను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అత్యవసర నిత్యావసర మందులు, వైద్య పరికరాలపై జి.ఎస్.టి. పూర్తిగా తొలగించాలని, ప్రభుత్వ వైద్య ఆరోగ్య రంగాలకు బడ్జెట్‌లో నిధులు పెంచాలని, 4 లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని తదితర డిమాండ్లతో ఢిల్లీలో సోమవారం ఆందోళన జరుగుతుందన్నారు. యూనియన్ నాయకులు దీక్షితులు, చరణ్, కష్ణ, అయ్యప్ప, వెంకటేష్, మురళి, భాస్కర్, శ్రీనివాస్, శ్యామ్, సతీష్, నరేష్, గుప్తా, రామ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన చిన్నారుల పండుగ

- నిర్వహణ గాలికి వదిలేసిన యాజమాన్యం

- విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లి తండ్రుల ఇబ్బందులు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జెఎన్‌టియుకె ప్రాంగణంలో క్రియ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి అంతర పాఠశాలల పిల్లల పండుగ పోటీలు శనివారం ప్రారంభ మయ్యాయి. 8405 మంది విద్యార్థులు సబ్ జూనియర్, జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు. ఆవరణ మొత్తం ఎక్కడ చూసినా చిన్నారుల విలక్షణమైన వేషధారణతో కనిపించి ముచ్చట గొలిపారు.

వృథాగా పారేసిన రెండు ట్రాక్టర్ల అన్నం

ముఖ్యఅతిథిగా హాజరైన లోక్ సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ బాలల వికాసమే ధ్యేయంగా సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేయడంతో పాటు శాస్త్ర, సాంకేతిక అంశాలను ఇనుమడింప చేసేలా క్రియ పిల్లల పండుగ జరుగుతుందన్నారు. ప్రతీ జిల్లాలోనూ ఇటువంటి పోటీలు నిర్వహించాలన్నారు. పిల్లల్లో తెలివి తేటలకు కొదవ లేదని, వారిలో ఉన్న సజనాత్మకతను వెలికి తీసేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కషి చేయాలన్నారు. అనంతరం శనివారం నిర్వహించిన పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వైడీ రామారావు, క్రియ కార్యదర్శి ఎస్ఎస్ఆర్ జగన్నాథరావు, మాచిరాజు తదితరులు పాల్గొన్నారు .

నిర్వహణ గాలికి...

క్రియా పిల్లల పండుగ అంటేనే ఉమ్మడి జిల్లాలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి వేలాది మంది విద్యార్థులు వస్తారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతం నుంచి విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనేందుకు ఉత్సాహం చూపుతారు. అయితే యాజమాన్యం మాత్రం విద్యార్థులను పట్టించుకునేం దుకు ఆసక్తి కనబరచలేదు. సైన్స్ ప్రాజెక్ట్ వివరించేందుకు వారికి ఏర్పాటు చేయాల్సిన విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయకుండా తూతూ మంత్రంగానే ఏర్పాటు చేశారు. చాలామంది విద్యార్థులు తమ ఇబ్బందులను యాజమాన్యం దృష్టికి వెళ్లిన పట్టించుకోలేదని విద్యార్థులు వాపోయారు. ముఖ్యంగా వచ్చిన విద్యార్థులకు ఈ టైంలో ఏ బ్లాక్‌కు వెళ్లాలి అనేది తెలియకపోవడంతో చాలామంది విద్యార్థులు జెఎన్‌టియుకె ఆవరణ అంతా తిరిగారు. దూర ప్రాంతాల నుంచి వచ్చేవారు కనీసం ప్రదర్శనలు కూడా ఇవ్వకుండా తిరగా లంటే యాజమాన్యం నిర్లక్ష్యం ఏ విధంగా ఉందో చెప్పవచ్చు. ముఖ్యంగా విద్యార్థులకు, వారితో పాటు వచ్చే తల్లిదండ్రులకు కానీవారితో పాటు వచ్చే తల్లిదండ్రులకు కానీ, ఉపాధ్యాయులు కానీ భోజన సౌకర్యం ఏ మాత్రం సరిగా లేకపోవడంతో బస్సుల్లోనే ఉండాల్సిన వచ్చింది. భోజనం వృథాగా చెత్తలో వేయడం తప్ప మరో మార్గం లేకుండా పోయింది. భోజనం ఏర్పాట్లు కూడా క్రియా సంస్థ పట్టించుకోకపోవడంపై వచ్చిన విద్యార్థులతో పాటుగా ఉపాధ్యా యులు వారి తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేశారు.

విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకిస్తున్న జయప్రకాష్ నారాయణ

నటుడు గౌతమ్ రాజు పై క్లాప్ కొడుతున్న మంత్రి వేణు

చిత్ర నిర్మాణ రంగానికి సిఎం ప్రోత్సాహం

- మంత్రి వేణు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో చిత్ర నిర్మాణ రంగానికి అనేక విధాలుగా ప్రోత్సాహం అందిస్తున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమంబీ సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకష్ణ స్పష్టం చేశారు. శనివారం యు.కొత్తపల్లి, శ్రీ బాలా త్రిపురసుందరి రాజశేఖర స్వామి ఆలయం వద్ద మల్లికార్జున మూవీస్ ప్రొడక్షన్ నెం.2 సినిమా షూటింగ్‌ను పిఠాపురం ఎంఎల్ఎ పెండెం దొరబాబుతో కలిసి మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకష్ణ క్లాప్ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన మంత్రి వేణుగోపాలకష్ణ మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల కుటుంబాలు ఏ విధంగా చితికిపోతున్నాయన్న అంశాన్ని ఆధారంగా చేసుకొని సామాజిక బాధ్యతతో 'ఉలిక్కిపడ్డ ఉప్పాడ' పేరుతో సినిమాను తీయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇది ఓ మంచి మార్గ నిర్దేశకత్వం అందించే చిత్రంగా నిలుస్తుందన్నారు. ఈ సినిమా ఉప్పాడ ప్రతిష్టను పెంచేదిగా ఉంటుందన్నారు. ఈ ప్రాంత వాసి, మంచి నటుడు అయిన గౌతంరాజు ఓ మంచి సందేశంతో తీస్తున్న సినిమాలో నటిస్తున్నారని.. సినిమా నిర్మాణానికి అవసరమైన సహాయ సహకారాలు అందించనున్నట్లు తెలిపారు. చిన్న బడ్జెట్‌తో తీసి, మంచి ఆదరణ పొందిన సినిమాల్లో ఒకటిగా ఈ చిత్రం నిలుస్తుందని మంత్రి వేణుగోపాలకష్ణ ఆకాక్షించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు రావు చిన్నారావు, వైస్ ఎంపీపీ మాదిరెడ్డి దొర బాబు, చెట్టు బత్తిన సురేష్ కుమార్(నాని) సర్పంచులు, కర్రీ చెన్నారావు, పాలని దొరబాబు, ఉమ్మడి మేరీ జాను, ఆనాల సుదర్శన్, దాకే రాజ్ కుమార్ ఎంపిటీసీలు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీకి నివాళి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మహిళా దినోత్సవం, ఇందిరా గాంధీ జయంతి ఆల్ ఇండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్ కన్వీనర్ పసుమర్తి పద్మజావాణి ఆధ్వర్యంలో మాజీ ప్రధానిఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాలను వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దిశా చట్టం యాప్ నుతమ సెల్ఫోన్లో డౌన్లోడ్ చేసుకుని తమకు రక్షణ కవచంగా ఉంచుకోవాలని ఆమె తెలియజేశారు. కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా గ్రంధాల సంస్థ కార్యదర్శి వి.ఎల్.ఎన్.ఎస్.వి.ప్రసాద్, ఉప గ్రంథాలయాధికారి ఆర్ వెంకట్రావు, సాలిపేట బాలికోన్నత పాఠశాల హెచ్ఎం జె.సుబ్బలక్ష్మి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కాకినాడ గాంధీనగర్ శాఖ జిల్లా గ్రంథాలయంలో లైబ్రరీ ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో దిశ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్ కనకదుర్గ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని కాకినాడ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, పిసిసి సభ్యులు నాయకుల వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పేదలకు పండ్లు వస్త్రాలు అందజేశారు. **కాకినాడ సిటీ** జగన్నాథపురం గ్రంథాలయంలో కె.కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వన్ టౌన్ లా అండ్ ఆర్డర్ సిఐ వి.కష్ణ, ఎస్ఐ కుమారి, ఎస్ఐ ఎల్.గుణ శేఖర్, 7, 17వ వార్డుల మహిళా పోలీసులు ఎం. జ్యోతి ఎన్. పద్మజ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. **యు.కొత్తపల్లి** ఊర చెరువు సెంటర్లో ఉన్న ఆంజనేయ స్వామి గుడి ఆవరణలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓలేటి రాయ భాస్కరరావు, వేపకాయల జోగిరాజు, కేసన గుర్తు సత్తిబాబు, మందుల సుబ్రహ్మణ్యం ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉప్పాడ గ్రంథాలయంలో గ్రంథాలయం అధికారి టి.నలినీ ప్రియా, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ కె.నాగలక్ష్మి, డిజిటల్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ వి.మహంతి, అసిస్టెంట్ పి.అపర్ణలు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు **కరప** మండలం వేళంగి శాఖ గ్రంథాలయంలో లైబ్రేరి యన్ పి.రంగయ్య ఆధ్వర్యంలో మహిళా పోలీస్ పి.భవాని, భాను ప్రకాష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం సచివాలయం విద్యార్థులకు దిశా చట్టం పై వివరించారు. **పెద్దాపురం** శాఖా గ్రంథాల యంలో శనివారం సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ జోస్యుల కృష్ణబాబు అధ్యక్షతన మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్ కనకాల మహాలక్ష్మి, మిరియాల జయశ్రీ, బళ్లమూడి సూర్యనారాయణ మూర్తి,పాలంకి నాగరాజు ఎస్ఐ ఆర్.మురళిమోహన్ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. పాల్గొన్నారు.

యు.కొత్తపల్లిలో..

రూ. 40,130 విలువైన సరుకు జప్తు

-జాయింట్ కలెక్టర్ కోర్టు ఉత్తర్వులు జారీ

ప్రజాశక్తి – కాకినాడ

పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వ, రవాణా, రైస్ మిల్లులు, పెట్రోలు బంకులు తదితరాలు నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి శనివారం నిత్యావసరాల చట్టం–1955, సెక్షన్ 6ఎ కింద ఆరుగురిపై నమోదైన ఆరు కేసులను విచారించి, సీజ్ చేసిన సుమారు రూ.40,130 విలువైన సరుకును ప్రభుత్వ పరం చేస్తూ ఉత్తర్వులు ఇచ్చినట్లు కాకినాడ జిల్లా జెసి ఎస్.ఇలక్కియ ఒక ప్రకటనలో తెలిపారు.

పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి – పెద్దాపురం

చిన్న బ్రహ్మదేవంలో అతిసార నేపథ్యంలో గ్రామంలో పలు వీధిలో చేపట్టిన పరిశుభ్రత, పారిశుధ్య పనులు, ట్యాంకర్లతో మంచినీటి సరఫరా, ప్రతి ఇంటికి ముందస్తుగా అందజేస్తున్న మెడికల్ కిట్లు పంపిణీ పనులను పరిశీలించారు. శనివారం రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో అధికారుల సమన్వయంతో పనులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డిఓ జె సీతారామారావు, డాక్టర్ సిహెచ్ ధనలక్ష్మి ఎంపీడీఓ కరక హిమ మహేశ్వరి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి రక్తదాన శిబిరం

ప్రజాశక్తి – కాకినాడ రూరల్

రక్తదాన శిబిరంలో పాల్గొన్న డాక్టర్ చంద్రశేఖర్

శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి ఫౌండర్స్ డే సందర్భంగా స్థానిక పెనుమర్తి ఆసుపత్రిలో శనివారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ మెగా రక్తదాన శిబిరానికి ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, తిమ్మాపురం సర్పంచ్ బెజవాడ వీర వెంకట సత్య నారాయణ, తిమ్మాపురం సబ్-ఇన్స్పెక్టర్ నాగార్జున రాజు ప్రారంభించారు. శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ చంద్రశేఖర్ సంకురాత్రి మాట్లాడుతూ శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి ఫౌండర్స్ డే సందర్భంగా నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో పాల్గొన్న వాలంటీర్లందరికి కతజ్ఞతలు తెలిపారు. తిమ్మాపురం గ్రామం సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ మాట్లాడుతూ 34వ సారి తాను రక్తదానం చేశానన్నారు. శిబిరంలో సంకురాత్రి ఫౌండేషన్ సి.ఈ.ఓ. రాజేష్ కామిరెడ్డి, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ వై.డి. రామరాజు, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ పరాసర, రోటరీ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ కామరాజు, అరవింద్ కామిరెడ్డి, డాక్టర్ అవినాష్ మహేంద్రకర్, డాక్టర్ శివరామకృష్ణ, కత్తిపూడి శ్రీను, ఆదిత్య, జెఎన్టియుకె విద్యార్థులు, శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి సిబ్బంది, శారదా విద్యాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

కరప ఎస్ఐగా రామకృష్ణ

ప్రజాశక్తి– కరప

కాకినాడ త్రీ టౌన్ ఎస్ఐగా పనిచేస్తున్న రామకష్ణను కరప ఎస్‌గా నియమించడంతో శనివారం ఆయన కరప స్టేషన్ కార్యాలయానికి వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామకష్ణ మాట్లాడుతూ కరప మండలంలో సారా తయారీ, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఊబకాయంతో రోగాలు

ప్రజాశక్తి – కాకినాడ

డాక్టర్ రామ్మోహన్ రావు

ప్రపంచ స్థూల కాయం నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక నాగమల్లి సెంటర్ వద్ద వున్న ఇనోదయ హాస్పిటల్ ఆవరణలో శనివారం ఇనొదయ ఎండీ డాక్టర్ గోడవర్తి రామ్మోహన్ రావు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆధునిక యాంత్రిక జీవనంలో ఆహారంపై అశ్రద్ధ, సరైన శారీరక శ్రమ లేని కారణంగా శరీరంలో బరువు అతిగా పెరిగి స్థూలకాయం సంభవిస్తుందని తెలిపారు. దీని నివారణకు వైద్యరంగ ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. కేవలం ఒక్క వైదుడు సేవలు మాత్రమే కాదని, స్థూలకాయం నివారణలో అన్ని విభాగాల వైద్యనిపుణుల బందం సేవలు దీనిలో కీలకం అన్నారు. ఆహార నియమాలు, శారీరక వ్యాయామం, క్రమం తప్పకుండా పాటిస్తే కొంతమేర బైట పడడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. అనంతరం చికిత్సలో భాగంగా పలు రకాల శస్త్ర చికిత్సలపై పవర్ ప్రెజెంటేషన్ ద్వారా ఆయన వివరించారు. ఆసుపత్రి డైటీషియన్ డాక్టర్ హిమాని, వీరభద్ర రావు పాల్గొన్నారు.

తిరుపతిలో మహా అన్నదానం

ప్రజాశక్తి– పెద్దాపురం

పెద్దాపురం మండలం తిరుపతిలోని శంగార వల్లభ స్వామి ఆలయంలో శనివారం మహా అన్నదానం నిర్వహించారు. శనివారం ఒకరోజు వివిధ టిక్కెట్లు ద్వారా రూ. 2,45,160, అన్నదానం విరాళాల ద్వారా రూ.98,037 ఆదాయం సమకూరిందనిఇఒ పులి నారాయణమూర్తి తెలిపారు.

గోదారి గలగలలు

ఆవేదన.... ఆందోళన...

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రహసనంలా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా రొయ్యల ప్రమాదంలో ఐదుగురు, పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో ముగ్గురు మృతి చెందిన ఘటనలు అధికారుల పర్యవేక్షణ వైఫల్యాలను దర్పణం పడుతోంది. తాడేపల్లి గూడెం కడియపు వద్ద గతవారం బాణాసంచా కర్మాగారంలో జరిగిన ప్రమాదంలో పలువురు మృత్యువాత పడిన విషయం విదితమే. ఈ ఘటన మరువక ముందే దేవరపల్లి మండలం, గౌరిపట్నంలోని విజన్ డ్రగ్స్ లో జరిగిన ప్రమాదంలో రత్నకాలు, ముసలయ్య, వి.వి.సత్యనారాయణ అనే ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటనలో కంపెనీ యాజమాన్యం మృతుల కుటుంబ సభ్యులకు కనీస సమాచారం తెలియజేయక పోవటంపై కార్మికుల కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేశాయి. మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు మద్దతుగా సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనలో ప్రభుత్వ యంత్రాంగం కదిలొచ్చింది. హోం మంత్రి తానేటి వనితతో పాటు, జిల్లా కలెక్టర్ అధికారులు స్పందించి, ప్రభుత్వం దిగొచ్చి మృతుల కుటుంబాలకు నష్టపరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం చెల్లించాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఇప్పటికైనా పరి శ్రమల శాఖ అధికారులు స్పందించి నిబంధనలను అమలు చేయని పరిశ్రమలపై కొరడా ఝులిపించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తున్నాయి. అదే విధంగా రక్షణ చర్యలపై దృష్టి సారించాల్సి ఉంది.

ప్రహసనంలా ధాన్యం కొనుగోలు

ఉమ్మడి జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రహసనంలా మారింది. దళారీ వ్యవస్థను అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం నూతన సాంకేతిక విధానాన్ని అమల్లోకి తెచ్చిన విషయం విదితమే. ఈ క్రాప్ లో నమోదైన పంటల వివరాలు ఆధారంగా రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం తకొనుగోలు జరుగుతోంది. అయితే కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ కొనుగోలు పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోలేదు. తాజాగా ఆసరిస్థితి రైతులు ఉన్నతాధికారులను నిలదీసిన ఘటన చర్చనీయాంశంగా మారింది. ధాన్యం కొనుగోలులో నూతన విధానాన్ని తొలి రోజుల్లో వ్యతిరేకించిన రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ ఇచ్చి ముందుకు రావటంతో సానుకూల వాతావరణం నెలకొంది. జిల్లా వ్యాప్తంగా ధాన్యం సాగు విస్తీర్ణంలో అత్యధికంగా కౌలు రైతులే సాగు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో కౌలు రైతుల గుర్తింపు కార్డులు సుమారు 1.50 లక్షలు మించలేదు. క్షేత్రస్థాయిలో ఈ సంఖ్యకు రెట్టింపు సంఖ్యలో కౌలు రైతులు ఉన్నారు. ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన వ్పటికీ ధాన్యం నగదు భూ యజమానుల ఖాతాలో జమవుతుంది. దీంతో కౌలు, బకాయిలు మినహాయించుకుని ఇస్తామని యజమానులు చెప్పటంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. అదేవిధంగా ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా 21 రోజుల్లో నగదు జమ చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. గత ఖరీఫ్ లో ఆలస్యం కారణంగా జరిగిన నష్టాన్ని గుర్తు చేసుకుంటున్నారు.

పౌల్ట్రీ రంగం కుదేలు

ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు మందగించడం, కార్తీకమాసం వంటి కారణాలతో కోడి మాంసం ధరలు నేలను తాకాయి. రిటైల్ మార్కెట్లో లైవ్ కేజీ ధర రూ.120కి పడిపోయింది. రైతులకు కేజీకి రూ.80 నుంచి రూ.90మధ్యలోనే చెల్లింపులు జరుగుతున్నాయి. కనీసం రూ.150 చెల్లిస్తేనే గిట్టుబాటు అవుతుందని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వం కేటగిరీ వారిగా యూనిట్‌కు రూ. 4.85 మరో కేటగిరీకి రూ.3.85చొప్పున వసూలు చేస్తోంది. విద్యుత్ చార్జీలను తగ్గించాలని గత కొన్నేళ్లుగా పౌల్ట్రీ రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. కోళ్ల పరిశ్రమ పెద్ద తరహా పరిశ్రమ కిందకు రాదని, వ్యవసాయ అనుబంధ పరిశ్రమగా గుర్తించి సబ్సిడీ కల్పించాలని కోరుతున్నారు. అదే విధంగా పౌల్ట్రీ రైతులకు పెంపకానికి అవసరమైన దాణా మొక్కజొన్న, సోయా దాణాపై సబ్సిడీ ఇవ్వాలని కోరుతున్నారు. పౌల్ట్రీ పరిశ్రమతో పాటు అనుబంధ రంగమైన లారీ పరిశ్రమ ఇతర విభాగాలపై ప్రత్యక్షంగా, పరోక్షంగా 40 వేల మందికి ఉపాధి లభిస్తోంది. ధరలు లేకపోవటంతో ప్రస్తుతం ఆయా రంగాల మనుగడకూడా కష్టతరంగా మారుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని ఈ రంగం పూర్తిగా మూతపడుతుందని ఆందోళన వ్యక్తమవుతోంది.

అర్థాంతరంగా పాఠాలు... ఆచరణ శూన్యం

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యలో తీసుకొచ్చిన విధానాల ఫలితంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయం విదితమే. అయితే ఇంటర్మీడియేట్ ప్రవేశాలు కూడా అదే పంథాను కొనసాగిస్తోంది. కాలేజీలను ప్రారంభించిన నాలుగు నెలలు గడిచినా ఇప్పటికీ పాఠ్యపుస్తకాలను అందజేయలేదు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా ఈ విద్యా సంవత్సరం నుంచి మండలానికి ఒక మహిళా కాలేజ్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ఆర్భాటంగా ప్రచారం చేసిన విషయం విదితమే. ఈ మేరకు జిల్లాలో 44 హైస్కూల్స్‌లో కాలేజీలుగా ప్రమోట్ చేసింది. అయితే ఆ కాలేజీలో విద్యార్థులకు కావల్సిన మౌలిక సౌకర్యాలు, పాఠ్యాంశాలు బోధించేందుకు లెక్చరర్లను కేటాయించలేదు. దీంతో కాలేజీలలో బోధన ప్రారంభం కాలేదు. అక్కడ అడ్మిషన్లు తీసుకున్న విద్యార్థులను సమీపంలోని కాలేజీలకు పంపించినట్లు అధికారుల రికార్డులు వెల్లడిస్తున్నాయి. పాఠ్యపుస్తకాలు లేకపోవటంతో లెక్చరర్లు చొరవ తీసుకుని సీనియర్ల నుంచి పాత పాఠ్యపుస్తకాలను జూనియర్లకు అందజేసినట్లు విద్యార్థులు చెబుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధితో వ్యవహరించి ఇంటర్మీడియెట్ విద్యకు ఇచ్చిన హామీ అమలు చేయాలని కోరుతున్నారు.

అభివృద్ధికి పన్నుల ఆదాయమే ఆధారం

ప్రజాశక్తి – కాకినాడ కార్పొరేషన్

పన్నుల ద్వారా వచ్చే ఆదాయమే అభివృద్ధికి ఆధారమని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు అన్నారు. స్థానిక స్మార్ట్‌సిటీ కార్యాల యంలో ఆస్తి పన్ను, నీటి పన్ను, ఖాళీ స్థలాల పన్నుల వసూళ్లపై ఆయన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులతో సమీక్షించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.48 కోట్లు ఆస్తి పన్ను వసూళ్లకు ఇప్పటి వరకు రూ.28 కోట్లు వసూలయ్యాయన్నారు. మార్చి చివరి నాటికి రూ.20కోట్లు వసూలు చేసి నూరుశాతం లక్ష్యాన్ని సాధించా లన్నారు. ఇప్పటి వరకు 67శాతం మాత్రమే లక్ష్యాన్ని సాధించారని, డిసెంబర్ చివరి నాటికి మరింత వేగవంతం పెంచాలని ఆయన ఆదేశించారు. అలాగే రూ.11 కోట్లు కుళాయి పన్ను బకాయి ఉండగా ఇప్పటి వరకు రూ.3.7 కోట్లు మాత్రమే వసూలయిందని చెప్పారు. ఆస్తి పన్నుతో పాటు కుళాయి పన్నులు కూడా వసూలయ్యేలా చూడాలన్నారు. మెరుగైన పారిశుధ్య నిర్వహణ కోసం వసూలు చేస్తున్న యూజర్ చార్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రతీ ఇంటికి మూడు డస్ట్‌బిన్ లతో పాటు ఇంటింటికి చెత్త సేకరణ కోసం ప్రత్యేక సిబ్బందిని, హూపర్ టిప్పర్ వాహనాలను కూడా సమకూర్చామన్నారు. వీటి నిర్వహణకు ప్రతీ నెల 56 లక్షలు ఖర్చు అవుతుందన్నారు. సాధారణ ప్రాంతాల్లో రూ.90 చొప్పున, మురికివాడల్లో రూ.30 చొప్పున వసూలు చేయాలన్నారు. బుధవారం యూజర్ చార్జీలపై నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో ఒక్క రోజులోనే రూ.7.47లక్షలు వసూలయిందన్నారు. సమావేశంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, ఆరోగ్యాధికారి డాక్టర్ పృధ్వీచరణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

చెత్త రోడ్లుపై వేసినవారికి నోటీసులు : కాకినాడ నగరంలోని 12వ సర్కిల్‌లోని 38వ డివిజన్ మల్లయ్య అగ్రహారంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. ఆ ప్రాంతంలోని ఓ హాస్టల్ వద్ద చెత్తను నిర్లక్ష్యంగా పడవేయడంపై హాస్టల్ నిర్వాహకులకు నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకోవాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు. తనిఖీల్లో భాగంగా దోమల నియంత్రణ కోసం చేసే ఫ్యాగింగ్ సక్రమంగా అవ్వడంలేదని పలువురు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై పారిశుధ్య సేవలపై విధిగా ఇంటి యజమానులు సంతకాలు చేసి నిర్ధారించాలని, సక్రమంగా సేవలు అందకపోతే సంతకాలు చేయవద్దని సూచించారు.

కలుషిత జలాలతో మత్స్య సంపదకు ముప్పు

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

కలుషిత నీటిని పైప్ లైన్ ద్వారా సముద్ర జలాల్లోకి విడుదల చేయడంతో మత్స్య సంపద అంతరించిపోయి ముప్పు వాటిల్లుతుందని టిడిపి అధికార ప్రతినిధి, పిఠాపురం మాజీ ఎంఎల్ఎ ఎంవిఎస్ఎన్ వర్మ సూచించారు. శనివారం అమీనాబాద్, ఉప్పాడ, మూలపేట మత్స్యకార నాయకులతో మాజీ ఎమ్మెల్యే వర్మ నిర్వహించిన సమావేశంలో మత్స్యకార నాయకులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం వర్మ మాట్లాడుతూ అరబిందో కంపెనీ తీర ప్రాంతంలో కెమికల్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపడుతోందని, పైప్‌లైన్ ద్వారా సముద్రంలో విడుదల చేయడంతో మత్స్య సంపద దెబ్బతిని మత్స్యకారుల జీవనోపాధి మీద పడుతుందన్నారు. ఈ విషయాన్ని ఇదివరకే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలే దన్నారు. కలుషిత జలాలను విడుదల చేస్తున్న పైపులైను తక్షణమే తొలగించకుంటే ఉద్యమిస్తామన్నారు. దీనిపై ప్రభుత్వం బహిరంగ విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కెమికల్ ఫ్యాక్టరీలకు మద్దతు ఇవ్వకుండా కాలుష్య రహిత ఫ్యాక్టరీలు నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు అనిశెట్టి సత్యానంద రెడ్డి. కోతిని రమణ, శ్రీనివాస్, సూరాడ శ్రీను, శీలం రాజామణి, మారయ్య, పల్లేటి శ్రీను, ఏనుగు శివాజీ, మెరుగు తాతారావు, ఇతర మత్స్యకారులు పాల్గొన్నారు.

వన సమారాధనలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

సరదాగా కార్తీక సమారాధన

ప్రజాశక్తి – తాళ్లరేవు

తాళ్ళరేవు మండల పరిషత్ పాలకమండలి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, అధికారుల కార్తీక వన సమారాధన జి. వేమవరం గ్రీన్ వ్యాలీలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉసిరి చెట్టుకు పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అందరూ ఆటపాటలతో సరదా సరదాగా సందడి చేశారు. ప్రతి ఏడాది కార్తీకమాసంలో అంతా కలిసి వన సమారాధన చేసుకోవాలని ఎంపీపీ రాయుడు సునీత ఆకాంక్షించారు. అనంతరం పురుషులకు వాలీబాల్, మహిళలకు టెన్నికాయిట్, మ్యూజికల్ చైర్స్, అత్యాక్షరి, బాల్ ఇన్ ద బకెట్ పోటీలు ఫిజికల్ డైరెక్టర్ గుత్తుల మల్లేశ్వరరావు నిర్వహించారు. గెలుపొందిన వారికి ఎంపీపీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు బహుమతులు అందించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ దున్న జనార్ధన్ రావు , జడ్పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, రాయుడు గంగాధర్, వైస్ ఎంపీపీలు ధూళిపూడి నాగేంద్రప్రసాద్, కొపనాతి లలిత, నాగరాజు, సర్పంచుల సమైక్య మండల అధ్యక్షులు టిళ్లపూడి నాగేశ్వరరావు, ఎంపీడీవో అనుపమ, కోరంగి ఎస్సై శ్రీనివాస్ కుమార్, ఏ. ఎస్. ఐ. సత్యనారాయణ, మండల ఏ.వో. మోహన్ కష్ణ, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి – పెద్దాపురం

పెద్దాపురం మండలం రాయ భూపాలపట్నంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం అంతా కొనుగోలు కేంద్రం ద్వారా సేకరించేలా రైతుల్లో చైతన్యం కల్పించాలన్నారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు నూనె రామారావు చౌదరి,ఎస్ సురేష్,ఎం ప్రసన్న,కే శ్రీనివాస్, రైతు భరోసా కేంద్రం సిబ్బంది,పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆపదమిత్ర శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి–సామర్లకోట రూరల్

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాకినాడ జిల్లాలకు చెందిన 100 మంది ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులకు ఆపదమిత్రల శిక్షణ కార్యక్రమాన్ని సామర్లకోట విస్తరణ శిక్షణా కేంద్రంలో శనివారం ప్రారంభించారు. 12 రోజులపాటు జరిగే ఈ శిక్షణను శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ జె.వేణుగోపాల్ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. శిక్షణ కేంద్ర ఫ్యాకల్టీలు పి శ్రీనివాసు, ప్రసాద్, బి ఆంజనేయులు, నిహారికలు పలు అంశాలపై వివరరించారు. కార్యక్రమంలో ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా కోర్టు : కాకినాడ

I.A. No. 146/2022
A.S.S.R. No. 1689/2020

Between:
శ్రీమతి కొప్పాడ ఆదిలక్ష్మి ...పిటీషనర్ / అప్పిలెంట్
మరియు
పూసర్ల నాగేశ్వరరావు వగైరా ...రెస్పాండెంట్లు

R_9 : మల్లిడి శైలజారెడ్డి, D/o. అమ్మిరెడ్డి డో.నెం. 4-9-10, కొవ్వూరు రోడ్డు, జగన్నాధపురం, కాకినాడ.

పై నెంబరు I.A. No. 146/2022 మరియు A.S.S.R. No. 1689/2020లలో 9వ రెస్పాండెంట్ అయిన మీకు కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు పిటీషన్ **ది. 09-12-2022 నకు** వాయిదా అయివున్నది. కావున 9వ రెస్పాండెంట్ అయిన మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో **ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరు అయి ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల పై నెంబరు పిటీషన్ తమ పరోక్షమున తీర్మానం చేయబడును అని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

|| By Court Order ||

కాకర వెంకటేశ్వరరావు, అడ్వకేట్
#12-1-40, జవహర్ వీధి, కాకినాడ.
Ph: 0884-2367503, Cell: 9848314081

ప్రకటన

మహారాజశ్రీ భీమవరం 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, ప॥గో॥జిల్లా

M.V.O.P.No. 21/2020

బిట్వీన్:
Md.హసిన బేగమ్ & Others ...పిటీషనరు
&
కర్రి శివ శంకర్ & Others ...రెస్పాండెంట్లు

టు: ఆర్-2: సత్యనారాయణ రెడ్డి, తండ్రి: చిన్న వెంకట రెడ్డి, R/o. 9-178, చాకిరేవు మెరక, కాజులూరు గ్రామం మరియు మండలం, తూర్పు గోదావరి జిల్లా.
ఓనర్ ఆఫ్ టాటా ఏస్ నెం. AP 05 TA 5016.

మీరు పై తెలిపిన M.V.O.P.No. 21/2020 లో పై తెలిపిన 2వ ప్రతివాది అయివున్నారు. మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. పై తెలిపిన 3వ భీమవరం అదనపు జిల్లా వారి కోర్టు వారి యొక్క ఉత్తరువు ప్రకారం మీరు **డిసెంబరు నెల 2వ తేదీ 2022వ సం॥రం ఉదయం గం॥ 10:30 ని॥లకు హాజరు కావలెను.** లేని ఎడల సదరు విషయమై మీకు పరోక్షముగా విచారించి తీర్మానము చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేదీ: 02-12-2022

నిమ్మల వీరవెంకట సత్యనారాయణ సెల్: 98482 13165
నిమ్మల నవీన్, సెల్: 89781 22722
అడ్వకేట్, భీమవరం.

ప్రకటన

మహారాజశ్రీ అమలాపురం రెండవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

A.S.No. 23/2021

బిట్వీన్:
కొమ్మిరెడ్డి గంగాధరరావు ...అప్పీలెంట్
Vs
బత్తుల వెంకటరమణ & 2 వగైరాలు ...రెస్పాండెంటు

TO:
R-1: బత్తుల వెంకటరమణ, తండ్రి: లక్ష్మణరావు (లేటు), హిందూ, వ॥ 48 సం॥లు, డో.నెం. 5-3-22/7, దొమ్మేటి వారి వీధి, అమలాపురం, అమలాపురం (మం), తూ॥గో॥జిల్లా.
R-2: బత్తుల క్రిష్ణ బాబు, తండ్రి: లక్ష్మణరావు (లేటు), హిందూ, వ॥ 43 సం॥లు, -do-
R-3: బత్తుల చిట్టిబాబు, తండ్రి: లక్ష్మణరావు (లేటు), హిందూ, వ॥ 38 సం॥లు, -do-

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పై పేర్కొన్న అప్పీలు నందు రెస్పాండెంట్లకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనుట లేనందున శ్రీ కోర్టు వారు ఈ ప్రకటన ద్వారా ఆర్డరు వేసియున్నారు. కావున మీరు **ది.08-12-2022 సం॥రం తేదీ లగాయితు ఉదయం గం॥ 10:30 ని॥ల లగాయితు మీరు వ్యక్తిగతంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని శ్రీకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయకోరుచున్నాము.**

(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)

అమలాపురం, 18-11-22. **శ్రీకాశి శేషారావు,** అడ్వకేట్, అమలాపురం.

కోడూరుపాడులోని జగనన్న కాలనీని సందర్శించిన కలెక్టర్

జగనన్న లే అవుట్లలో పూర్తిస్థాయి వసతులు

ప్రజాశక్తి -అమలాపురం

ప్రతి శనివారం నవరత్నాలు పేదలందరికీ ఇల్లు నిర్మాణ కార్యక్రమం, హౌసింగ్ డే నిర్వహణలో భాగంగా అల్లవరం మండల పరిధిలోని కోడూరుపాడు గ్రామంలో వైఎస్ఆర్ జగనన్న కాలనీని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఆర్డిఒ వసంతరాయుడులు మండల బృందంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా అన్ని చర్యలు వేగవంతం చేయాలని క్షేత్రస్థాయి అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీ నందు గృహ నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులతో గహ నిర్మాణాల తీరు గురించి ఆరా తీసి వారికున్న సమస్యలను తెలుసుకొని క్షేత్ర స్థాయి అధికారులతో చర్చించి ఆయా సమస్యలు పరిష్కారానికి చర్యలు తక్షణమే చర్యలు తీసుకో వాలని ఆదేశించారు.

22న సైన్స్ కాంగ్రెస్ సంబరాలు

ప్రజాశక్తి -రామచంద్రపురం

జిల్లా విద్యాశాఖ, ఎపి రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి సంయుక్తంగా జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ సంబరాలు స్థానిక విఎస్ ఎం కళాశాల్లో జరుగుతాయని డిఇఒ రవి సాగర్ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముందుగా రిజిస్టర్ చేసుకున్న పాఠశాల నుంచి ఒక గైడ్ టీచర్, ఒక విద్యార్థి ప్రాజెక్ట్ తీసుకుని ఉదయం 9 గంటలకు విఎస్ఎం కళాశాలకు చేరుకోవాలన్నారు. వీటికి సంబంధించిన పోస్టర్‌ను కళాశాల బృందం శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి జివిఎస్.సుబ్రహ్మణ్యం ప్రధానోపాధ్యాయిని రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆటల పోటీలకు 15 మంది ఎంపిక

ప్రజాశక్తి -ఆత్రేయపురం

వాడపల్లి హై స్కూల్ కు చెందిన15 విద్యార్థులు జిల్లా స్థాయి ఆటల పోటీలకు ఎంపికయ్యారని హెచ్ఎం నాదెళ్ల వెంకట్రావు తెలిపారు. పాఠశాల జరిగిన కార్యక్రమంలో పోటీలకు ఎంపికైన విద్యార్థులను శనివారం సత్కరించారు. హెచ్ఎం మాట్లాడుతూ సీనియర్ విభాగంలో 10 మంది లాంగ్ జంప్, జావ్లిన్, రన్నింగ్, త్రో బాల్, కబడ్డీ, ఖో ఖోలోను, జూనియర్ విభాగంలో ఐదుగురు షాట్ పుట్, ఖో ఖో, త్రో బాల్ లో మండల, నియోజక వర్గ స్థాయిలో విశేష ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి కి ఎంపికయ్యారన్నారు.

మల్లిబాబు కుటుంబానికి ఎంఎల్ఎ పరామర్శ

ప్రజాశక్తి– ఐ.పోలవరం

మురమళ్లకు చెందిన వై సి పి వాణిజ్య విభాగము సభ్యులు గోకవరపు మల్లిబాబు తండ్రి గోకవరపు పుల్లేశ్వరావు ఇటీవల మరణించారు. మృతుని కుటుంబ సభ్యులను శనివారం ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ వెంకటసతీష్ కుమార్ పరామర్శించారు. ఆయన వెంట జెడ్‌పిటిసి సభ్యులు ముదునూరి సతీష్ రాజు, నేల కిషోర్, మండల పార్టీ అధ్యక్షులు పిన్నమరాజు వెంకటపతిరాజు, సర్పంచ్ కాలేరాజబాబు, వాసురాజు తదితరులు ఉన్నారు.

ఉపకరణాలు పంపిణీ చేసిన 'పారా' సిబ్బంది తదితరులు

వికలాంగులకు ఉపకరణాల అందజేత

ప్రజాశక్తి–రావులపాలెం

పారా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చాయ్‌విగార్డ్ వారి ఆర్థిక సాయంతో 8 మంది వికలాంగులకు శనివారం రూ.37,296లు విలువచేసే కాలిపర్స్ (బూట్లు) అందజేశారు. పారా అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ సెబాస్టియన్ మాట్లాడుతూ పిల్లలను ఈ బూట్లతో నడిపించినట్లు అయితే దీని ద్వారా పిల్లలు నడవడం నేర్చుకుంటారన్నారు. అదేవిధంగా వారి పనులు వారు చేసుకోగలుగుతారని చెప్పారు. ప్రతిభవంతుల కోఆర్డినేటర్ సుబ్బాయమ్మ, బి.మహిమారావు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ఆస్ట్రియా నుంచి వచ్చిన స్పెషల్ టీచర్స్, పారా సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఓర్వలేకే విమర్శలు

ప్రజాశక్తి–రావులపాలెం

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే టిడిపి అధినేత చంద్రబాబు విమర్శలు చేస్తున్నారని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. శనివారం రావులపాలెం వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఎల్ఎ మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడం తప్పు లేదన్నారు. అయితే మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో 96 శాతం అమలు చేసిన విధానం, ప్రజల నుంచి వస్తున్న మన్ననలు చూసి చంద్రబాబు ఓర్వలేక ఇష్టానుసారం మాట్లాడుతున్నారన్నారు. చంద్రబాబు తన తీరు మార్చుకోకపోతే తగిన గుణపాఠం చెబుతావన్నారు.

మృతుని కుటుంబానికి సాయం

ప్రజాశక్తి – ఆలమూరు

బడుగువానిలంకకు చెందిన బడుగు యేసు ఇటీవల గోదావరి సంభవించిన వరదల కారణంగా మరణించాడు. బాధిత కుటుంబానిక తక్షణమే ప్రభుత్వ నుంచి రూ.4 లక్షల అప్పట్లోనే అందింది. మరలా ఇప్పుడు సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.6 లక్షల చెక్కును ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు శనివారం గోపాలపురంలోని తన నివాసంలో పార్టీ శ్రేణుల సమక్షంలో అందచేశారు. ఎంఎల్ఎ చిర్ల మాట్లాడుతూ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని బాధిత కుటుంబానికి దీంతో రూ. 10 లక్షలు సాయం అందజేసినట్లుగా తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ భర్త దూలం సత్తిబాబు, ఉప సర్పంచ్ భర్త పినమాల తాతాజీ, సొసైటీ చైర్మన్ వీరా గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

పలువురికి దంత వైద్యపరీక్షలు

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

అమలాపురం కిమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో శనివారం చల్లపల్లి పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత దంత వైద్య శిబిరంలో పలువురికి వైద్యపరీక్షలు చేశారు. శిబిరాన్ని సర్పంచ్ ఇసుకపట్ల జయమణి ప్రారంభించారు. వైద్యులు లిఖిత, సత్యనవీన్, రత్నాకమలలు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. అలాగే గొల్లవిల్లిలో అమలాపురం సాయి సంజీవని, రాజమహేంద్రవరం శ్రీరామ ఐ కేర్ రెటీనా ఆసుపత్రుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత దంత, కంటి వైద్య శిబిరాన్ని సర్పంచ్ జొన్నాడ శ్రీ దుర్గ ప్రారంభించారు. **మండపేట** అర్తమూరులో ఎస్‌బిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 153వ ఉచిత హోమియో వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. రాజమహేంద్రవరం డాక్టర్ అల్లు రామలింగయ్య హాస్పిటల్ వైద్యులు 250 మందిని రోగులను పరీక్షించి ఉచితంగా ట్రస్ట్ ద్వారా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాధితునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

చల్లపల్లికి చెందిన కొల్లు భీమారావుకు మాతా రమాబాయి అంబేద్కర్ మహిళా సంఘం శనివారం రూ.5 వేలు సాయం చేశారు. సంఘ వ్యవస్థాపక అధ్యక్షురాలు పుణ్యమంతుల రజని మాట్లాడుతూ భీమారావు తన రెండు కిడ్నీ లు పాడై డయాలసిస్ కొరకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు.ఈ నేపథ్యంలో ఆయన కుటుంబ పోషణ కష్టతరం గా మారడంతో సంఘ సభ్యులంతా ఆయనను పరామర్శించి వారు సమకూర్చిన ఆ మొత్తాన్ని ఆయనకు అందజేశామన్నార. కార్యక్రమంలో అనాతవరం, చల్లపల్లి, చినగాడవిల్లి, అయినవిల్లి తదితర శాఖల సభ్యులు పాల్గొన్నారు.

ఆలయ చైర్మన్‌గా జగన్నాథం

ప్రజాశక్తి–రాజోలు

కడలిలో కపోతేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా అరవ జగన్నాథం శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎల్ఎ రాపాక వరప్రసాదరావు మాట్లాడుతూ రాబోయే షష్ఠి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు.

విద్యార్థికి అభినందన

ప్రజాశక్తి–మండపేట

మెడికల్ సీట్ సాధించిన మండపేట విద్యార్థి టేకి రవి కిషోర్ ను తాపేశ్వరం సురుచి ఫుడ్స్ అధినేత పోలీసుల మల్లిబాబు శనివారం అభినందించారు. తాపేశ్వరంలో పొలిశెట్టి సత్తిరాజు, భూషణం జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో చదివిన విద్యార్థి రవి ఇంటర్ బైపిసి మోపిదేవిలోని ఎపిఆర్‌జెసి ప్రభుత్వ రెసిడెన్షియల్ కాలేజ్‌లో చదివాడు. విద్యార్థి ఏలూరు ఆశ్రమ్ మెడికల్ కాలేజీలో సీటు సాధించాడు. తండ్రి శ్రీనివాస్ తో కలిసి మల్లిబాబును కలిశారు.

ప్రకటన

నా క్లయింట్ **పాలిక సింహాచలం** అనే **సోడదాసు శారద, D/o.**(లేటు) పాలిక వీరన్న, రాయుడు పాలెం నివాసి ఇచ్చిన వివరణ ప్రకారం నా క్లయింటు యొక్క తల్లి గారైన పాలిక పెద్ద సత్తియ్యమ్మ గారి ద్వారా తన వాటాకు సంక్రమించి, సర్పవరం సబ్ రిజిస్ట్రార్ వారి కార్యలయంలో 1వ పుస్తకంలో డాక్యుమెంటు నెం.13874/2021గా రిజిష్టర్ కాబడిన స్థిరాస్తి కాకినాడ రూరల్ మండలం, రాయుడుపాలెంలో గల ఇ.నెం.1-493/3, ఆర్.సి.సి.రూఫ్ డాబా ఇల్లు నాటి నుండి నేటి వరకు సంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవించుచున్న ఇంటిని తన అవసరాల నిమిత్తం అమ్మదలచినారు. దీనిపై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన 10 రోజులలోగా తెలియజేయవలెను. తదుపరి ఏ విధమైన అభ్యంతరములు నా క్లయింటును నిర్బంధించజాలవు అని తెలియజేయడమైనది.

P.V. సుబ్రహ్మణ్యం అడ్వకేట్,
కాకినాడ న్యూగెగోలుపాడు, కాకినాడ.
తేది:19-11-2022 సెల్: 9493077440

మహారాజశ్రీ కాకినాడ 4వ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

A.S.No. 78/2019

Between:
పెమ్మనబోయిడి కృష్ణమూర్తి & అనదర్ ...అప్పిలెంట్లు
AND
పెమ్మనబోయిడి రామచంద్రరావు & 3 అదర్స్ ...రెస్పాండెంట్లు

TO: 4th Respondent:
సిరిగినీడి గంగాభవాని Alias బుజ్జి, భర్త: వెంకటేశ్వరరావు, వయస్సు 43 సం॥లు, గృహిణి, డో.నెం. 5-2, సాయిబాబా గుడి వద్ద, తూరంగి, కాకినాడ రూరల్ మండలం, KJCJ

పై నెంబరు అప్పీలులో 4వ రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. సదరు రెస్పాండెంటు **ది.13-12-2022 సం॥రం తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను.** లేనిచో పరోక్షమున తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

B.G.K.LAW CHAMBERS
Advocates, D.No.20-1-20,
Kakinada, Main Road, Kakinada.
19-11-22. Cell: 70136 94211

మహారాజశ్రీ రాజమహేంద్రవరం గౌరవనీయులైన 6వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.నెం.285 / 2020

పార్టీలు:
వైట్ల శేషగిరి ...వాది
మరియు
పోలిన వెంకటేశ్వరరావు మరియు వగైరా ...ప్రతివాదులు

టు:
2) మలిరెడ్డి శ్రీలక్ష్మి, (భర్త) రామకృష్ణ, హిందువు, వయస్సు 40 సం॥లు, డోరు నెం. 4-21/ఎ, పి.నాయకంపల్లి, గండేపల్లి మండలం, కాకినాడ జిల్లా.

పై వాది ప్రతివాదులపై తనఖా బాకీ వసూలు నిమిత్తము దాఖలు చేసిన పై దావా మీ హాజరు నిమిత్తము పై కోర్టులో ది. 24-11-2022వ సం॥రం తేదీకు వాయిదా అయి వున్నది. కావున మీరు పై కోర్టు ఎదుట **ది.24-11-2022వ సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు స్వయముగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని పై కోర్టు ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలియ పర్చుకోగలరు.** లేని యెడల పై దావా మీ పరోక్షమున నిర్ధారింపబడును.

యమ్.ఆర్.సత్యసాయి (రాంబాబు)
పిటిషనర్ తరపున అడ్వకేట్,
డోరు నెం. 86-11-11/1, వాడ్రేవునగర్,
తిలక్ రోడ్డు, రాజమహేంద్రవరం.

ప్రకటన

మహారాజశ్రీ తణుకు రెండవ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No. 282/2022

బిట్వీన్:
వాది: సన్నిది సత్యనారాయణ మూర్తి అనే సత్యనారాయణ
AND
ప్రతివాది: గాదె నాగేశ్వరరావు, తండ్రి: వెంకట రత్నం, 46 సం॥లు, హిందూ, పురుషుడు, వ్యాపారం, నివాసము కానూరు గ్రామము, పెరవలి మండలం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు దావా నందు మీరు వాదికి ఇవ్వవలసిన ది.17-11-2021 సం॥రం తేదీ మూడు ప్రాంశరీ నోట్లు బాకీ రికవరీ నిమిత్తం దాఖలు చేసిన పై నెంబరు దావా నందు మరియూ సదరు దావా బాకీనకు హామీగా మీ తాలూకు ఆస్థిని తోడజప్తు చేయించవలసినదిగా దాఖలు చేసిన ఐ.ఎ.నెం.102/2022 పిటీషను నందు కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం మీకు ఎన్నిసార్లు సమన్లు, నోటీసులు పంపించిననూ అమలు జరగని కారణముగా Substitute of Service ద్వారా అమలు జరుగు నిమిత్తం ది. 24-11-2022 సం॥రం తేదీనకు వాయిదా వేసి యున్నారు. కావున **ది.24-11-2022 సం॥రం తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను.** లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//BY ORDER//

రాయసం రామబద్రుడు
వాది/పిటీషనరు తరుపు న్యాయవాది,
తణుకు. సెల్: 97050 01656